# బి.సి.ఎన్ చానెల్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుద, డి పి ఆర్ ఓ ఏడుకొండలు



తూప్రాన్, జనవరి, 30 వాయిస్ టుడే ప్రతినిధి :– తెలుగు రాష్ట్రాల్లో ప్రతిక్షణం పేదల పక్షాన ఉండే ఛానల్ బి.సి.ఎన్ చానెల్ రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉదయం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారులు, డి పి ఆర్ ఓ ఏడుకొండలు రిపోర్టర్ గడ్డం ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను అవిష్కరించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీ ఛానల్ యజమానానికి రిపోర్టర్స్ కు శు భాకాంక్షలు తెలుపుతూ ప్రజల కోసం, ప్రజల సేవ కోసం, ప్రజా సమస్యలను ప్రభుత్వ పెద్దల అధికారుల దృష్టికి, తీసుకువచ్చి ప్రజలను చైతన్యవంతులను చేయాలని మంచి ప్రసారాలను అందజేయాలని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

బాలాజీ కార్పొరేషన్ నెట్ వర్క్ బి.సి.ఎన్ (BCN News channel) న్యూస్ చానెల్ అధినేత మిద్దెల జితేందర్ సారథ్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల నుంచి ప్రసారమైతున్న ప్రతిక్షణం పేదల పక్షంగా ఉండే ఛానల్, ప్రజలకు ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ పెద్దలకు సమస్యలపై సమాచారాన్ని ఇస్తున్న బి.సి.ఎన్ చానెల్ కు ఆదరణ పెరిగిందని వక్తలు అన్నారు. శాటిలైట్ చానెల్ కు తీసిపోని విధంగా ప్రసారాలు అందిస్తున్న తెలుగు ఛానల్ అని అన్నారు. బి.సి.ఎన్ చానెల్ నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రౌండ్ ద క్లాక్ న్యూస్ అందిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ లో గడ్డం ప్రశాంత్ కుమార్ సేకరించిన యాడ్స్ తో క్యాలెండర్ తో విస్తృతంగా ప్రచారం జరిగిందని అన్నారు. దీనితో బి.సి.ఎన్ రేటింగ్ తోపాటు వ్యువర్ షిప్ విపరీతంగా పెరిగిపోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నేరెళ్ల శ్రీరామ్ , శివ, రామ్, రాణి, రాజు, జయరాజ్ ,సిద్దు, యాదగిరి , ఆంజనేయులు ,ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అహింస మార్గం ద్వారా భారతదేశానికి స్వేచ్ఛ, స్వతంత్ర ఫలాలను అందించిన మహానీయుడు



గంభీరావుపేట జనవరి 30 (వాయిస్ టుడే ప్రతినిధి) మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీజీ డెబ్బై ఆరవ వర్ధంతి సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి విజయలక్ష్మి , కళాశాల అధ్యాపకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. వర్ధంతి సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర సమరంలో కీలక పాత్ర పోషించి, బ్రిటిష్ వారి నుండి బానిస సంకెళ్లను తెంచి, అహింస మార్గం ద్వారా భారతదేశానికి స్వేచ్ఛ, స్వతంత్ర ఫలాలను అందించిన మహానీయుడని కొనియాడారు..కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. దాసు, పాక ధర్మపురి, శ్రీవల్లి , వాణి, శ్రావణ్ కుమార్, ఆది విష్ణువు, కేవీ బిక్షమయ్య, శ్రీను, మనోహర్, మైలారం కృష్ణ ప్రసాద్, విజయ్, మహేష్ రాజేష్,శిరీష, శైలజ, రజిత, శ్రావణి తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు

### బీసీ సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొన్నంకు వినతి పత్రం సమర్పించిన పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట జనవరి 30 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని నిర్ణయించడాన్ని బీసీ సంక్షేమ సంఘం పక్షాన స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. గంభీరావు పేట మండల పర్యటనకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లను పర్శ హన్మాండ్లు మర్యాద పూర్వకం గా కలిసి వారికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా బీసీ కులగన అనంతరం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రి, విప్ లకు బీసీ సంక్షేమ సంఘం పక్షాన పర్శ హన్మాండ్లు వినతి పత్రం సమర్పించారు, స్పందించిన మంత్రి పొన్నం తప్పకుండా బీసీ లకు న్యాయం జరిగే విధంగా భవిష్యత్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని పర్శ హన్మాండ్లుకు హామీ ఇచ్చారని తెలిపారు .గంభీరావుపేట లో బీసీ హాస్టల్ మంజూరి చేయాలని మంత్రికి హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు, బీసీ నాయకునిగా మీ సలహాలు,సూచనలు అమలుచేస్తామని మంత్రి పొన్నం అన్నారు. బీసీ సంక్షేమసంఘం నాయకులు వేములఅంజాగౌడ్,ఎలుకరాజు,శాత్రబోయిన దేవరాజు,నాగపురి రమేష్ గౌడ్,అల్లే దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

మణుగూరు ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలో పాల్గొని ఆ మహనీయునికి నివాళులర్పించి వారి ఆశయాలను కొనసాగించాలని అన్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం.వెంకటేశ్వర్లు ... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మండల నాయకులు పాల్గొన్నారుద.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకుడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్



గంభీరావుపేట జనవరి 30 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంభీరావుపేటలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి గంభీరావుపేట మండల అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ కొమిరిశెట్టి తిరుపతి, మల్యాల రాజు వీర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్క పురుగులు పట్టిన బియ్యంతో అన్నం'

### ధర్మారం బీసీ సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ నిర్వాకం

### ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత



రామాయంపేట, జనవరి 30: మెదక్ జిల్లా రామాయంపేట మండలం ధర్మారం బీసీ సంక్షేమ వసతి గృహంలో లక్క పురుగులు పట్టిన బియ్యాన్ని అన్నం వండడంతో తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఆరుగురు విద్యార్థులు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ, వాంతులు చేసుకుంటుండడంతో వారిని అదే గ్రామంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులకు మంగళవారం ఉదయం టిఫిన్‌కు బదులు అన్నం వడ్డించారు. పురుగులు పట్టిన బియ్యం వండడంతోనే భోజనం చేసిన తర్వాత విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. కొన్ని రోజులుగా పురుగులున్న బియ్యమే వండుతున్నారని విద్యార్థులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి శంకర్‌నాయక్, తహసీల్దార్ రజనీ వసతిగృహానికి చేరుకుని పురుగుల బియ్యం చూసి ఇన్‌చార్జి వార్డెన్ స్వామిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు.



## వాడేకర్ లక్ష్మన్ కు డా. ఏ.పి.జే. అబ్దుల్ కలాం రాష్ట్ర స్థాయి అవార్డ్ అందజేత

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 31: భైంసా పట్టణానికి చెందిన వాడేకర్ లక్ష్మన్ ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ ఇంపాక్ట్ ట్రైనర్ కి గత కొన్ని సంవత్సరాలపాటు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సందర్భంగా అలాగే అభాగ్యులకు కొన్ని వేల మందికి రక్తదానం చేయిస్తూ యువతకు ఆదర్శం గా నిలుస్తున్నారు అని మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు డా. ఏ.పి.జే. అబ్దుల్ కలాం రాష్ట్ర స్థాయి అవార్డ్ లోకేశ్వరం లో ని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డు ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా దెబ్బటి అశోక్ సాయి వృద్యప్య అశ్రమం అదిలాబాద్, రాధ ఎంపిడిఓ బజార్ హత్నూర్, ,అశోక్ ఏడపెల్లి ,సుకుమార్ కున, అరుణ,హంశలత, లస్మన్న ,తదితరులు పాల్గొన్నారు.



## E- KYCకి చివరి తేదీ ఫిబ్రవరి 29,

### – జిల్లా అదనపు కలెక్టరు వేంకటేశ్వర్లు

మెదక్ వాయిస్ టుడే ప్రతినిధి:– మెదక్ జిల్లా లో ఉన్న ఆహారభద్రత కార్డుదారులకు తెలియజేయునది ఆహారభద్రత కార్డుదారులు ఇప్పటి వరకు మన మెదక్ జిల్లా లో 72% నమోదు చేయడం జరిగింది. శ్రీయుత కమీషనర్, పౌర సరఫరాలు, హైదరబాద్ వారి ఆదేశాల ప్రకారం 29 ఫిబ్రవరి 2024 లోపు సంబదింత చౌక ధరల దుకాణంకు వెళ్లి %వ ఖ్జ% పూర్తి చేయగలరాని, eKYC% పూర్తి చేయుటకు చివరి తేది : 29 ఫిబ్రవరి 2024. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఆహారభద్రత కార్డుదారులు అందరు సద్వినియోగం చేసుకోగలరని, ఇందు నిమిత్తం ప్రతి రేషన్ షాప్ యందు తగిన ఏర్పాటు చేయడం జరిగిందని మంగళ వారం అదనపు కలెక్టరు వేంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.



## మంచి అవకాశాలను మండల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట జనవరి 30 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనిఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కంటి పరీక్ష కేంద్రంలో ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భం పురస్కరించుకొని పలువురు రోగులకి కంటి ఉచిత కంటి పరీక్ష లు చేయడం జరిగింది. గత సంవత్సరం నుండి 2157 మంది కి కంటి పరీక్షలు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఉచితంగా 36 మందికి కంటి ఆపరేషన్లు జరిపించినట్లు తెలిపారు. ఎవరు ఇలాగే కొనసాగుతాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటి మంచి అవకాశాలను మండల, గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీధర్ పంతులు, ఉప సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ రాజేందర్, విసి ఆంజనేయులు, కవిత, భార్గవి అడ్మిన్ అన్వేష్ ,వెల్డింగ్ షాప్ బోయన్నగారి రాజు, బొందుగుల రమేష్ గుప్త , వేషాల వెంకటి, రేషన్ షాప్ చిట్టెంపల్లి అంజయ్య, గుర్రం నాగరాజుగౌడ్ కంటి పరీక్షకు వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### జడ్పీ ఛైర్మన్ హేమలత శేఖర్ గౌడ్.

స్థానిక జడ్పీ కార్యలయం లో మంగళవారం 7 వ స్థాయి సంఘం సమావేశం జడ్పీ చైర్మన్ అద్యక్షన సమీక్ష సమావేశం జరిగింది . స్థాయి సంఘం సమావేశం లో మెదక్ ఎమ్మెల్యే డా:మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలి అని అన్నారు.రహదారులు, భవనలు ,మిషన్ భగీరథ,విద్యుత్ శక్తి, నీటిపారుదల,పంచాయత్ రాజ్ ,రవాణా శాఖ ,ముఖ్య ప్రణాళిక ,ఇతర అభివృద్ధి అంశాలతో సమీక్ష సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే డా: మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే పనులు పూర్తి చేయాలి అని ,నియోజక వర్గంలో లో ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నరు. అధికారులతో పనుల వివరాలు , అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ పనులు ఎప్పటి లోపు పూర్తి చేస్తారో చెప్పాలని అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిదులు, జడ్పీ సీఈఓ శైలేష్,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.